## ఆక్రమణకు గురైన పార్కు స్థలం తనిఖీ



కబ్జాకు గురైన పార్కుస్థలాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 1, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని శ్రీ వేంకటేశ్వర హౌసింగ్ కాలనీలో గల 8వేల చదరపు గజాల స్థలం మున్సిపల్‌దేనని చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. యంనంపేట్ లోని సర్వేనెంబర్లు 137, 138లలో గల 8 వేల చదరపు గజాల పార్కు స్థలాన్ని చైర్మన్ శనివారం సందర్శించి పరిశీలించారు. గతంలోని దాదాపు 20 లక్షల మున్సిపల్ నిధులతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. కబ్జాదారులు ఫెన్సింగ్‌ను తొలగించడాన్ని ఖండించారు. కబ్జాదారులు ఎం తటివారైనా వదిలిపెట్ట ప్రసక్తేలేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పార్కు స్థలం రక్షణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పార్కు స్థలాన్ని సందర్శించిన వారిలో కౌన్సిలర్ చింతల రాజశేఖర్, నాయకులు శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుదాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**షాబాద్, జూన్ 1, ప్రభాతవార్త :** సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే కాలంలో ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. శనివారం షాబాద్‌లోని ముదిరాజ్ భవన్‌లో సీపీఐ షాబాద్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత ఆరు నెలలుగా అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో నిమగ్నమైన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికలు ముగిసిపోయాయని, ప్రజా సమస్యలపైన కేంద్రీకరించాలన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికై సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధమవ్వాలని, గ్రామ పంచాయతీ లేదా ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు సీపీఐ ఆధ్వర్యంలో ఎన్నికల బరిలో నిలవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి నక్కలి జంగయ్య, ఏఐటీయూసీ మండల కార్యదర్శి నారాయణ, నాయకులు రుక్కయ్య, రాములు, శ్రీశైలం, మధు, రాములు ఉన్నారు.

# షాద్‌నగర్‌లో భారీగా జిలెటిన్ స్టిక్స్ పట్టివేత

**వివరాలు వెల్లడించిన ఏసీపీ రంగస్వామి**
**నలుగురి అరెస్టు, ఇద్దరు పరారీ**
**రూ.8లక్షల స్టిక్స్, కంప్రెషర్ ట్రాక్టర్, 4 స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు**



వివరాలు వెల్లడిస్తున్న ఎసిపి రంగస్వామి, తదితరులు

**షాద్‌నగర్, జూన్ 1, (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్, శంషాబాద్ ఎస్‌ఓటీ పోలీసులు చాలా చాకచక్యంగా అత్యంత ప్రమాదకరమైన జిలెటిన్ స్టిక్స్ (మందు గుండు)లను పట్టుకొని, నిందితులను కటకటల్లోకి పంపించారు. అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్‌ఓటీలు దాడులు నిర్వహించి రూ.8లక్షల 74 వేల 950 విలువైన స్టిక్స్, కంప్రెషర్ ట్రాక్టర్, 4 స్మార్ట్ ఫోన్స్, తదితర సామాగ్రిని సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు శనివారం షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ రంగస్వామి కేసుకు సం బంధించిన వివరాలు మీడియాకు వివరించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం కమ్మదనం గ్రామానికి చెందిన ఉరుసు నర్సింహ్మా, పట్టణంలోని ఈశ్వర్, వురుసు రాజులు కలిసి నిబంధనలకు విరుద్ధంగా 490 జిలెటిన్ స్టిక్స్‌ను నిల్వ ఉంచుకోవడంతో విశ్వసనీయ సమాచారం మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలనుసారం డీసీపీలు నారాయణరెడ్డి, డి.శ్రీనివాస్, శంషాబాద్ ఎస్వోటీ డీసీపీ రాంకుమార్, అడిషనల్ డీసీపీ శంషాబాద్ జోన్ శ్రీనివాస్‌రెడ్డి పర్యావేక్షణలో పట్టణ సీఐ శంషాబాద్ ఎస్వోటీ సీఐ సంజయ్‌కుమార్ తదితరుల పోలీస్ బృందంకలిసి ఆ జిలెటిన్ స్టిక్స్‌ను కంప్రెసర్ ట్రాక్టర్, నాలుగు స్మార్ట్ ఫోన్లు, ఒకవైర్ కట్టర్, ఒక ఎలక్ట్రిక్ టెస్టర్, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ వివరించారు. ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రమాదకరమైన స్టిక్స్‌ను ఇండ్ల మధ్యలో ఉంచడం ఎంతో ప్రమాదకరమని, ఆస్తినష్టం, ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కమ్మదనం గ్రామానికి చెందిన నర్సింహ్మా, ఈశ్వర్, వురుసు రమేష్, బిల్డింగ్ బ్లాక్స్‌కు చెందిన మధుసూదన్‌రెడ్డి తదితరులు కలిసి వీటిని అక్రమంగా నిలువ ఉంచారని ఆయన తెలిపారు. మధుసూదన్‌రెడ్డి వీటిని నల్గొండ జిల్లాకు చెందిన సతీష్ వద్ద నుంచి ఇక్కడి తీసుకువచ్చారని, భువనగిరి ప్రాంతానికి చెందిన ఐడియల్ ఇండస్ట్రీయల్ ఎక్స్ ప్లోజీవ్ లిమిటెడ్ కంపెనీ నుంచి వీటిని వారు తీసుకొచ్చినట్లు నిర్ధారించడం జరిగిందని అన్నారు. ఈ విషయమై విశ్వసనీయ సమాచారం రావడంతోనే వారిని పట్టుకోవడం జరిగిందని కంపెనీ మేనేజర్ నరేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి సతీష్‌లు పరారీలో ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం అదుపులో ఉన్నవారిని విచారిస్తున్నామని, పరారీలో ఉన్న వారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. ఈ కేసు చేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన స్థానిక సీఐ ప్రతాప్‌లింగం, సంజయ్‌కుమార్, ఎస్సైలు శ్రీకాంత్, తరుణ్, హెడ్‌కానిస్టేబుల్స్ వెంకటరమణ, సోమ్లానాయక్, ప్రభాకర్‌రెడ్డి, కానిస్టేబుల్స్ సత్యనారాయణ, జాన్సన్, వంశీకృష్ణ, రాధాకృష్ణ, రవికుమార్, రాజశేఖర్, ఆంజనేయులు, విజయ నర్సింగ్, తదితరులను ఏసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సీఐలు, ఎస్సైలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



స్వాధీనం చేసుకున్న జిలెటన్ స్టిక్స్



జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసిన దృశ్యం

## రాష్ట్ర అవతరణ దినోత్సవానికి జిల్లా కలెక్టరేట్ ముస్తాబు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 1, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని (జూన్ 2) పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముస్తాబు అయింది. ఆదివారం ఉదయం 9గంటలకు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగ కలెక్టర్ గౌతమ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగ కలెక్టరేట్ భవన సముదాయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. కలెక్టరేట్ వద్ద అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో కలెక్టరేట్ వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం మాత్రమే నిర్వహించనున్నట్లు సమాచారం.

## పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు పకడ్బందీగా నిర్వహించాలి

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న సంబంధిత అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 1, ప్రభాతవార్త**

ఈ నెల (జూన్) 4వ తేదీన మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు పకడ్భంధీగ, జాగ్రత్తగ నిర్వహించాలని మల్కాజ్‌గిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో ఎఆర్‌ఓ, కౌంటింగ్ సూపర్‌వైజర్లకు, కౌంటింగ్ అసిస్టెంట్లకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ మల్కాజ్‌గిరి ఎంపి నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పోస్టల్ ఓట్ల లెక్కింపునకు 20టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు పకడ్భంధీగ, జాగ్రత్తగ వేగవంతంగ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈవిఎంల ఓట్ల లెక్కింపు కంటే ముందు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభించాలన్నారు. ఉదయం 8గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రక్రియ కొనసాగించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కవర్ ఓపెన్ చేసి డిక్లరేషన్ వాలిడిటి,ఇన్ వాలిడ్ ఓట్లను వేరు చేసి జాగ్రత్తగ ధృవీకరించుకుని బండల్స్ చేసి లెక్కింపునకు సిద్దంగ ఉంచాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఎక్కడ కూడ పొరపాట్లు లేకుండ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ ఎలాంటి జాప్యం లేకుండ సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్‌డిఓ శ్యామ్‌ప్రకాశ్, జిల్లా శిక్షణ నోడల్ అధికారి కేశురామ్, డిస్ట్రిక్ట్ లేవల్ మాస్టర్స్ ట్రైనర్ తిరుమలేశ్, గోపాల్ పాల్గొన్నారు.

## టిప్పర్ లారీ కింద పడి వ్యక్తి మృతి

**మేడ్చల్, జూన్ 1. ప్రభాతవార్త :** లారీ డీ కొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా ములుగు మండలం, బస్వాపూర్ గ్రామానికి చెందిన వెంకటయ్య (55) మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామ శివారులో గల ర్యాంక్ సిలికాన్ క్రషర్‌లో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో క్రషర్ సైట్‌లో పని చేస్తున్న ఆయన శనివారం అక్కడే అగిఉన్న టిప్పర్ లారీ కింద కూర్చున్నాడు. ఈ విషయాన్ని గమనించని డ్రైవర్ లారీని నడపడంతో అతను లారీ టైర్ కింద పడి అక్కిడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ తెలిపారు.

## విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలి : ఏడిఎ

**మేడ్చల్, జూన్ 1. ప్రభాతవార్త :** పంటసాగు కోసం కొనుగోలు చేసే విత్తనాల ఎంపికలో రైతులు జాగ్రత్త వహించాలని మేడ్చల్ ఏడీఏ వెంకట్‌రాంరెడ్డి తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి, శ్రీరంగవరం గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు కొనగోలు చేసే సమయంలో దుకాణం నుంచి రసీదును తీసుకోవాలని, వదులుగా ఉన్న సంచులలోని విత్తనాలను కొనుగోలు చేయరాదని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనాలని, విత్తన ప్యాకెట్, రసీదును పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని తెలిపారు. మేలైన విత్తనాలను ఎంపిక చేసుకుని అధికదిగుబడులు సాధించాలని చెప్పారు. మండల వ్యవసాయ అధికారి అర్చన, విస్తర్ణ అధికారి తేజశ్వని పాల్గొన్నారు.



గౌడవెల్లిలో నిర్వహించిన అవగాహన సదస్సు

# కన్నుల పండువగా హనుమాన్ జయంతి

**ఆంజనేయస్వామికి పూజలు,అన్నదాన కార్యక్రమాలు**

**శామీర్‌పేట, జూన్ 1, ప్రభాతవార్త** దేవరయాంజాల్‌లో శ్రీహనుమాన్ (శ్రీఅభయ ఆంజనేయస్వామి) దేవాలయంలో కన్నుల పండుగగా శ్రీహనుమాన్ జయంతి వేడుకలు జరిగాయి. శనివారం శ్రీహనుమాన్ జయంతి సందర్భంగ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లోని శ్రీహనుమాన్ దేవాలయంలో శ్రీఆంజనేయస్వామి జయంతి వేడుకల సందర్భంగ ప్రత్యేక పూజలు జరిగాయి. భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొని దర్శించుకున్నారు. ఆలయంలో శ్రీఆంజనేయస్వామికి అభిషేకం, లక్ష పుష్పఅర్చన, ప్రత్యేక పూజలు, ఆ తరువాత అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. శ్రీహనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగ బిజెపి జాతీయ కార్యవర్గసభ్యులు, మాజీ మంత్రి ఈటల రాజేందర్ విచ్చేసి శ్రీఆంజనేయస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవరయాంజాల్ గ్రామ మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్, మాజీ ఎంపిపిలు ఎన్.యాదగిరి, బి.చంద్రశేఖర్‌యాదవ్, కౌన్సిలర్ ఇ.ఉమశ్రీనివాస్, రామాలయ మాజీ చైర్మన్లు దాసరి గోపాల్‌రెడ్డి, పి.లక్ష్మినారాయణ(నాని), పి.సుధాకర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బుద్ది శ్రీనివాస్, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు పి.నర్సింహ్మారెడ్డి, గుండ్లపోచంపల్లి కౌన్సిలర్ డి.మల్లిఖార్జున్, నాయకులు పట్నం నర్సింహ్మారెడ్డి, పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు. ఆ తరువాత అన్నదాన కార్యక్రమాన్ని మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్, కౌడ వెంకటేశ, కౌడ బాలకృష్ణ, పురుషోత్తంరెడ్డి, బి.నాగేశ్, ఆర్.లింగంగౌడ్, సూర్యనారాయణ,మల్లిఖార్జున్, మహిళలు, భక్తులు, హనుమాన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామాల్లో శ్రీహనుమాన్ జయంతి వేడుకలు**



దేవరయాంజాల్‌లోని శ్రీహనుమాన్ దేవాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఈటల రాజేందర్, మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్,కౌన్సిలర్ ఇ.ఉమ

శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల్లో, తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల్లో శ్రీహనుమాన్ జయంతి సందర్భంగ ఆయా గ్రామాల ఆలయాల్లో శ్రీహనుమాన్ జయంతి వేడుకలు, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు ఘనంగ జరిగాయి. ఆయా గ్రామాల భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తూంకుంటలోని శ్రీహనుమాన్ దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు కె.ఈశ్వర్‌గౌడ్, మున్సిపాల్టీ నాయకులు కె.సుభాష్‌గౌడ్, పలువురు నాయకులు,భక్తులు పాల్గొన్నారు. తూంకుంటలోని శ్రీహనుమాన్ దేవాలయం వద్ద కె.ఈశ్వర్‌గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బక్రీద్ సందర్భంగా నిబంధనలు పాటించి.. శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

### శాంతి సంఘం సమావేశంలో శంషాబాద్ ఎసిపి శ్రీనివాసరావు

**శంషాబాద్,జూన్ 1, ప్రభాతవార్త:** రాబోయే బక్రీద్ సందర్భంగా నిర్వాహకులు అందరూ తప్పనిసరిగా నిబంధనలు పాటించి శాంతి భద్రతల పరిరక్షణ సహకరించాలని శంషాబాద్ ఏసిపి శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. శంషాబాద్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం శాంతి సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ 17వ తేదీన బక్రీద్ పండుగ సందర్భంగా అందరూ శాంతి యుత వాతావరణంలో బ క్రీద్ పడుగు జరుపుకునే విధంగా పోలీసులు చర్యలు తీసుకుంటారని ప్రజలు కూడా అందుకు పూర్తి సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. బక్రీద్ సందర్భంగా ఆవులను తరలించడం వధించడం లాంటి చర్యలు ఎవరు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాజంలోని అన్ని వర్గాల వారు ఒకరి మత విశ్వాసాలను మరొకరు గౌరవిస్తూ తమతమ పర్వదినాలను శాంతియుతంగా జరుపు కోవాలని ఏసిపి శ్రీనివాసరావు ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రెడ్డి సూచించారు. బక్రీద్ సందర్భంగా జంతువాద చేయడం జరుగుతుందని అయితే ఆవులను వధించ దానికి ఎట్టి పరిస్థితులలో ఆమోదించమని తెలిపారు. ఎద్దులను వధించాల్సి ఉన్న డాక్టర్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా ఉండాలని ఎవరైనా అభ్యంత రాలు తెలిపిన వివాదం ఉన్న వెంటనే 100 నెంబర్‌కు డయల్ చేసి సమాచారాన్ని అందించాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరిస్తామని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పసిఉద్దీన్ అహ్మద్ పోలీస అధికారులకు తెలిపారు. పండుగలు సోదరభావాన్ని పెంపొందిస్తాయని అందుకు తాము కూడా పూర్తి సహకారాన్ని అందిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో హమీదుల్లా నగర్ రషీద్ గూడ చిన్న గోల్కొండ నర్కూడ, కాచారం పాలమాకుల గాంసి మియాగూడ పెద్ద షాపూర్ జుకల్ తదితర గ్రామాలకు చెందిన మత నాయకులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో యువతి ఆత్మహత్య

**మేడ్చల్, జూన్ 1. ప్రభాతవార్త :** పోటీ పరీక్ష ఒత్తిడి తట్టుకోలేక ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్‌లో చోటు చేసుకుంది. నల్గొండ జిల్లా నకరేకల్‌కు చెందిన కోమరాజు సంగీత (24) తన సోదరుడితో కలిసి మేడ్చల్‌లోని రాఘవేంద్రనగర్ కాలనీలో నివాసముంటున్నది. ఆమె గ్రూప్ 1. గ్రూప్ 4 పరీక్షల కుప్రిపేర్ అవుతున్నది. కాగా ఈ పరీక్షలు ఎలా రాస్తానోనని తీవ్ర మనోవేదనతో ఉన్న ఆమె తనకు భయమేస్తున్నదని సోదరుడు కృష్ణసాయితో శుక్రవారం చెప్పి మనస్తాపం చెందింది. కాగా శనివారం ఉదయం సోదరుడు ఉద్యోగానికి వెళ్లి ఉదయం 11 గంటల సమయంలో ఇంట్లో ఆమెకు ఫోన్ చేయగా ఫోన్ ఎత్తలేదు. అనుమానం వచ్చిన అతను ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉచి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, జూన్ 1 ప్రభాతవార్త :** శనివారం చేవెళ్ల మండలం గొల్లపల్లిలోని బండారి శ్రీనివాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్‌లోని కంట్రోల్ రూంలో అధికారి కలెక్టర్ శశాంక, వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతిలతో కలిసి కౌంటింగ్ నిర్వహణపై సంబంధిత ఎఆర్‌ఓలు, నోడల్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ కె.శశాంక మాట్లాడుతూ... నియోజకవర్గానికి సంబంధించి ఓట్ల లెక్కింపు ఈ నెల 4న చేపట్టనున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపుకు చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామంలోని బండారి శ్రీనివాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, కౌంటింగ్ కేంద్రాలలోకి ఎలాంటి వస్తువులు, మొబైల్ ఫోన్లు అనుమతి లేదని స్పష్ట చేశారు. ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతుందతని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన మూడంచేల భద్రత ఏర్పాట్లు చేశామని వివరించారు. కౌంటింగ్ సిబ్బందిని జూన్ 4న ఉదయం 5:30 నుండి 6 గంటలలోగా అబ్జర్వర్ సమక్షంలో ర్యాండమైజేషన్ చేసి టేబుల్ వారీగా కేటాయిస్తారని తెలిపారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్,మైక్రో అబ్జర్వర్ ఉంటారని తెలిపారు. రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో జూన్ 4న ఉదయం స్ట్రాంగ్ రూములను తెరవడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కోసం మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 28 టేబుళ్లు, మిగితా నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలైన చేవెళ్ల, పరిగి, వికారాబాద్, తాండూర్‌లకు సంబంధించి 14 చొప్పున టేబుళ్లఉ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందితో పాటు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో వివిధ కార్యకలాపాల నిర్వహణ కోసం నియమించబడిన ప్రతి ఒక్కరూ వారి వారి విధులను అంకితభావంతో నిర్వర్తించాలని సూచించారు. ఈవీఎం ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటలకు ప్రారంభమతుందని, అబ్జర్వర్ సమక్షంలో ఐదు వీవీ ఫ్యాట్స్ రాండమ్‌గా ఎంపిక చేసి స్లిప్పులను లెక్కిస్తారని తెలిపారు. ఓట్ల లెక్కింపుకు కౌంటింగ్ సిబ్బందిని, ఇతర సిబ్బందిని నియమించామన్నారు. ప్రతి రౌండ్ పూర్తవగానే ఎంకోర్ యాప్‌లో డాటా నమోద చేయడం జరుగుతుందని, కౌంటింగ్ కేంద్రం వద్ద ఆఫిషియల్ కమ్యూనికేషన్ రూమ్, మీడియా సెంటర్, పబ్లిక్ కమ్యూన్యికేషన్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపా రు. ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా పకడ్బందీగా చర్యలు చేపట్టామని ఆర్వో వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎఆర్‌ఓలు, నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారి సైదుదు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కె.శశాంక

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మేడ్చల్ జిల్లా జట్టు ఎంపిక

**శామీర్‌పేట, జూన్ 1, ప్రభాతవార్త** హకీంపేట్ తెలంగాణ క్రీడా పాఠశాలలో మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో అథ్లెటిక్స్ పోటీలు శనివారం జరిగాయి. దీనిలో మేడ్చల్ జిల్లా జట్టు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్ ప్రకటించారు. జిల్లా స్థాయి అండర్ 8,10,12,14,16,18,20 అథ్లెటిక్స్ పోటీలు బాలబాలికలకు అథ్లెటిక్స్ సెలక్షన్స్ ట్రయల్స్ నిర్వహించినట్లు అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తెలిపారు. ఈ పోటీలను తెలంగాణ స్పోర్ట్సు స్కూల్ స్పోర్ట్స్‌ల ఆఫీసర్ రతన్ బోస్ ప్రారంభించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ఉత్తమ విద్యను, శారీరక వ్యాయామంతో ముందుకు నడవాలని సూచించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్ మాట్లాడుతూ ఈ నెల 6,7తేదీలలో వరంగల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికలు నిర్వహించామన్నారు. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సహకారంతో సంతోషంగ పాల్గొనటం జరిగిందన్నారు. విద్యార్థులు విద్యాక్రీడా సాంస్కృతిక కార్యక్రమాల్లో ముందుంటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మేడ్చల్ జిల్లాకు తగిన గుర్తింపును తీసుకరావాలని రాజశేఖర్ సూచించారు. వివిధ ప్రాంతాల నుంచి బాలబాలికలు (క్రీడాకారులు) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రసిడెంట్ అశోక్‌కుమార్, దయాల్, శేఖర్, సురేందర్, వరలక్ష్మి, పలక్ గులేరియా, వలంటీర్స్ పాల్గొని ఈ ఎంపికల కోసం నిర్వహించిన పోటీలు విజయవంతం అయినట్లు వారు పేర్కొన్నారు.



తెలంగాణ క్రీడా పాఠశాలలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనటానికి జట్ల ఎంపిక కోసం పోటీలు నిర్వహించిన దృశ్యం

## ఘనంగా శ్రీస్వామి వార్ల కల్యాణోత్సవాలు



ఉద్దెమర్రిలో శ్రీవిష్ణు,శ్రీశివాలయంలో శ్రీదేవి,భూదేవి సమేత శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి, శ్రీభవాని రామలింగేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవం జరిగిన దృశ్యం,పాల్గొన్న భక్తులు,నాయకులు

**శామీర్‌పేట, జూన్ 1, ప్రభాతవార్త** ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు,శ్రీశివాలయ దేవస్థానంలో శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీభవాని రామలింగేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవాలు శనివారం ఘనంగ జరిగాయి. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు,శ్రీశివాలయ దేవస్థానంలో శ్రీస్వామి వార్ల కల్యాణోత్సవాలు కన్నుల పండుగగా ఘనంగ జరిగాయి. ఈ సందర్భంగ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీస్వామి వార్లను దర్శించుకున్నారు. ఆ తరువాత అన్నదాన కార్యక్రమం జరిగింది. శ్రీదేవి,భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీభవాని రామలింగేశ్వరస్వామిల కల్యాణోత్సవం సందర్భంగ డిసిసి అధ్యక్షులు,స్థానిక మండల జడ్పీటిసి ఎస్.హరివర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌లు పాల్గొని పూజలు చేసి శ్రీస్వామివార్లను దర్శించుకున్నారు. వారితో పాటు పలువురు మండల నాయకులు కూడ పాల్గొన్నారు. అదే విధంగ శ్రీస్వామి వార్ల కల్యాణోత్సవంను పురస్కరించుకుని బిజెపి జాతీయ కార్యవర్గసభ్యులు,మాజీ మంత్రి ఈటల రాజేందర్, జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బుద్ది శ్రీనివాస్, పలువురు మండల నాయకులు పాల్గొని పూజలు చేసి దర్శించుకున్నారు. దీనిలో మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, గ్రామ మాజీ సర్పంచులు డి.వెం కటేశ, పి.బాలనర్సింహ్మా, వై.అనురాధరవీందర్‌రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ ఎన్.బుచ్చిరెడ్డి,ఆలయ పూజారులు తిగుళ్ల మాదవశర్మ, తిగుళ్ల వెంకటేశ్వరశర్మ, మాజీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు నాయకులు ఎన్.విష్ణుగౌడ్, బి.నర్సింలుయాదవ్, వై.శంకర్‌గౌడ్, వి.లక్ష్మారెడ్డి, ఎన్.శ్రీనివాస్, జగన్మోహన్‌రెడ్డి, పలువురు నాయకులు, పలువురు భక్తులు ఉత్సవ కమిటీ వారు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత అన్నదాన కార్యక్రమం జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



నల్ల పోచమ్మ ఆలయంలో పూజలో పాల్గొన్న చేవేళ్ళ పార్లమెంట్ బీజేపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు విశ్వజిత్‌రెడ్డి

## అమ్మవారి ఆశీస్సులతో విజయం సిద్ధిస్తుంది

### కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు విశ్వజిత్‌రెడ్డి

**కోట్‌పల్లి జూన్ 01, ప్రభాతవార్త;** అమ్మవారి ఆశీస్సులతో విజయం సిద్ధిస్తుందని చేవేళ్ళ పార్లమెంట్ బీజేపి పార్టీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనయుడు కొండా విశ్వజిత్‌రెడ్డి, అన్నారు. శనివారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం రెండోవ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు పాల్గోన్నారు. ఈకార్యక్రమంలో వికారాబాద్ నియోజక వర్గం బిజేపి పార్టీ కో ఆర్డినేటర్ వడ్ల నందు, మండల పార్టీ అధ్యక్షులు క్రిష్ణయాదవ్, కోట్‌పల్లి మండలం సీనియర్ నాయకులు శివకుమార్, ఎంపీటీసీ బందయ్య, శరణారెడ్డి, రాజు, యాదగిరి రాజు, లక్ష్మణ్, చంద్ర య్య, మోనచారీ, మహేందర్, జగన్‌రెడ్డి, బాల్‌రాజ్, తిరుప తిరెడ్డి, రాంరెడ్డి, హన్మంతు, రావిరాల రవి, కావలి అనంతయ్య, వెంకటయ్య, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గోన్నారు,

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**కేశంపేట, జూన్ 1, ప్రభాతవార్త** మండల పరిధిలోని లింగంధన గ్రామానికిచెందిన నాగిల్లా కరుణమ్మ వారం రోజుల క్రితం ఆస్వస్థతకు గురి కావడంతో హైదరా బాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వారం రోజు లుగా మృత్యువుతో పోరాడి శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కేశంపేట జడ్పిటిసి విశాల శ్రావణ్‌రెడ్డి 5000 వేల రూపాయలు, రాజేందర్‌రెడ్డి 5000 వేల రూపాయలు, ప్రతాప్ 2000వేల రూపాయలు, అంబేద్కర్ యువజనసంఘం సభ్యులు 3000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేవారు. ఈ కార్యక్రమం లో కేశంపేట ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నాగిళ్ల భాస్కర్ మరియు నర్సింహ బలరాం రామస్వామి వినయ్ కృష్ణ పాల్గొన్నారు.

### శ్యామ్‌రావు తండా వాసికి ఆర్థిక సాయం అందజేత



**కేశంపేట, జూన్ 1, ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని నిర్దవె ళ్లి గ్రామ సమీపంలోని శ్యామ్‌రావు తండాలో శనివారం ఎం నరేష్ వడదెబ్బతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కేశంపేట జడ్పి టిసి విశాలశ్రవణ్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా 5000 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్దవెళ్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జంగయ్య ఒడక మల్లయ్య నందు తిరుపతి నరేష్ గణేష్ శ్రీను వినోద్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి, జూన్ 1, ప్రభాతవార్త** తలకొండపల్లి మండలం పెద్దూ రు తాండలో సభవత్‌కిరణ్ (22) అనే యువకుడు అనారోగ్యంతో శనివారం మృతి చెందడం జరిగింది. ఈ విషయం గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్‌రెడ్డి 3000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ శ్రీను పరీందర్ సురేందర్ చందర్ చందుబాలు పాండు కృష్ణ రవీందర్ ఎస్ గోపాల్ కాం గ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తల్లోజు ఆచారి పిలుపు మేరకు 50 కిలోల బియ్యం అందజేత



**తలకొండపల్లి, జూన్ 1, ప్రభాతవార్త** ఇటీవల అనారోగ్యంతో పోతుగం టి యాదయ్య మృతి చెందాడు. శని వారం మాజీ జాతీయ బిసి కమి షన్ సభ్యులు బిజెపి తల్లోజు ఆచారి పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి శానమోని పాండు ప్రసాద్ 50 కేజీల బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రంగారెడ్డి జిల్లా పబ్లి సిటీ సెల్ కన్వీనర్ పోతుగంటి మహే ష్ 18వ బూత్ అధ్యక్షుడు ఆశ్వ ప్రహ్లాద్ శివప్రసాద్ పాల్గొన్నారు.

### ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్‌లో మేడ్చల్ విద్యార్థిని ప్రతిభ

**మేడ్చల్, జూన్ 1. ప్రభాతవార్త ః** ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్‌లో మేడ్చ ల్ విద్యార్థినీ ప్రతిభ కనభర్చి ఉత్తీర్ణత సాధించింది. మేడ్చల్‌కు చెందిన జీడిపల్లి రవికుమార్ (రేషన్ రవి) కూతురు భవాణి లక్ష్మి నగరంలోని నారాయణగూడ ఆర్‌బీవీఆర్‌ఆర్ ఉమెన్స్ కళాశాలలో ఎమ్మెస్సీ కం ప్యూటర్ సైన్స్ చదివింది. ఇటీవల జరిగిన ఫైనల్ పరీక్షలో ఉత్తీర్ణత పొందిన ఆమె ఎమ్మెస్సీలో 9.85 జీపీఏ సాధించింది. కాగా కళాశా లలోనే ఉత్తమంగా నిలిచినట్లు ఆమె తెలిపారు.

### మెషన్ లెర్నింగ్ సమ్మర్ స్కూల్ ఎడిషన్ ప్రారంభం

అమెజాన్ ఇండియా మెషన్ లెర్నింగ్ సమ్మర్ స్కూల్ నాల్గవ ఎడిసన్ కోసం రిజిస్ట్రేషన్ తేదీలను ప్రకటించింది. ఇది అమెజాన్‌లోని శాస్త్రవే త్తల నుంచి కీల కమైన మెషన్ లెర్నింగ్ నైపుణ్యాలను సాంకేతికతను అందుకునే అవకాశాన్ని విద్యార్థులకు అందించాలని లక్ష్యంగా పెట్టు కుంది. మెషన్ లెర్నింగ్‌లో కెరీర్ కోసం వారిని పరిశ్రమకు కావ లసిన విధంగా సిద్ధం చేస్తుంది. విద్యార్థులు 31 మే నుంచి జూన్ 21 వరకు తమ పేర్లను నమోదు చేయించు కోవలసి ఉంటుంది.

# ఆకట్టుకునేలా.. ఆసక్తిని పెంచుకునేలా..

**నచ్చిన శిక్షణలో రాణిస్తున్న చిన్నారులు**
**వేసవి సెలవులు సద్వినియోగం**
**చెస్, డ్యాన్స్, కరాటేల్లో రాణిస్తున్న విద్యార్థులు**



డ్యాన్స్ శిక్షణ పొందుతున్న చిన్నారులు

**షాద్‌నగర్, మే 31, (ప్రభాతవార్త) :** ఏ పని చేసిన ఇష్టపూర్వకంగా చేయాలి... శ్రద్ధపడితే కష్టమంటూ ఏదీ ఉండదు... సమాజంలో మనకంటూ ఓ ప్రత్యేక స్థానం ఉండాలంటే మనలో ఏదో ఒక ప్రత్యేకత ఉండాలి... అప్పుడే సమాజంలో మనకంటూ ఓ గుర్తింపు ఉంటుం దనే భావనతోనే నేటి చిన్నారులు చదువుతో పాటు తమ కు నచ్చిన రంగాన్ని ఎంచుకొని చిన్నవయస్సులోనే తమ ప్రతిభను చాటుకోవడానికి సిద్ధమవుతున్నారు. అందివ చ్చిన వేసవి సెలవులను సద్వినియోగం చేసు కుంటూ చెస్, డ్యాన్స్, కరాటే తదితర క్రీడాల్లో రాణించడానికి మెరుగైన శిక్షణలను పొందుతున్నారు. ఆ వివరాలు ఓ సారి పరిశీలిస్తే...

**ఆసక్తిని పెంచుకునేలా...**

చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలంటే ఎవరికై నా మేధస్సును పెంచుకోవడం ఎంతో అవసరం. అలాంటి మేధస్సును పెంచేదే ఈ చదరంగం. షాద్‌నగర్‌లో చదరంగ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో ఈ ఏడాది చాలా మంది విద్యార్థులు చదరంగాన్ని ఎంచుకొని ఆ క్రీడల్లో రాటుదేలుతున్నారు. షాద్‌నగర్ అకాడమీ ద్వా ర చాలా మంది చిన్నారులు తమ మేధాస్సుకు పదు ను పెడుతూ ఇటూ చదరంగంలో అటూ చదువులో ఉన్న తంగా రాణిస్తున్నారు. తల్లిదండ్రులు సహితం చిన్నారుల ఉత్సహానికి అనుగుణంగా సహకరిస్తున్నారు. దీంతో చిన్నారులు తమ ఆసక్తిని పెంచుకునేలా పలు టోర్న మెంట్‌లలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవడం విశేషం.

**మరికొందరు కరాటేలో...**

చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ఆత్మ రక్షణ కోసం తమను తాము రక్షించుకునే విధంగా ఉం డాలనే ముఖ్య ఉద్దేశ్యంతో చిన్నారులను కరాటే శిక్షణనకు పంపించడం విశేషం. ముఖ్యంగా అమ్మాయిల కు ఈ కరాటేతో ఎంతో మేలు చేకూరుతుందని, ఆపద సమ యంలో చాలా ఉపయోగపడుతుందని వారి తల్లిదం డ్రులు భావిస్తూ శిక్షణకు పంపిస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే వేసవి సెలవులను చిన్నారులు చాలా చక్కగా ఉపయోగించుకొని కరాటే శిక్షణ పొంది రాటుదేలుతు న్నారు. ఇప్పటికే ఇక్కడి ప్రాంత చిన్నారులు చాలా టోర్న మెంట్లలో తమ ఉత్తమ ప్రదర్శనతో ఆకట్టకుంటున్నారు.

**ఆకట్టుకునేలా....**

ఈ కాలం చిన్నారులకు డ్యాన్స్ అంటే విపరీతమైన ఇష్టం... తమ డ్యాన్స్‌తో ఇతరులను ఎంతగానో ఆకట్టు కునేలా నృత్య ప్రదర్శనల్లో రాణిస్తున్నారు. వారిని చూసి ఈ ఏడాది మరికొంత మంది చిన్నారులు వేసవి సెలవులను ఉపయోగించుకుంటూ పట్టణంలోని డ్యాన్స్ ఆకాడమిలో నృత్య శిక్షణనలను పొందుతున్నారు. తాము నేర్చుకున్న డ్యాన్స్‌లో విశేషంగా రాణిస్తున్న చాలా మంది చిన్నారులు పలు టీవీ కార్యక్రమాల్లో, వివిధ వేదికలపై ప్రదర్శనలు సహితం ఇస్తూ అందరినీ ఆకట్టుకుం టు న్నారు. ఆయా రంగాల్లో రాణిస్తున్న చిన్నారులకు అటూ మాస్టర్లు, ఇటు తల్లిదండ్రులు తమ ప్రోత్సాహాన్ని ఇస్తూ ముందుకు సాగుతున్నారు.

**చదరంగం ఇష్టం...**

నాకు చిన్నప్పటి నుంచి చదరంగం అంటే చాలా ఇష్టం. అమ్మనాన్నల ప్రోత్సహంతో, మాస్టర్ జగన్ సహ కారంతో చదరంగంలో రాణిస్తున్నాను. ఈ క్రీడాల్లో మరింత శిక్షణ పొందడానికి ఈ వేసవి సెలవులు ఎంత గానో ఉపయోగపడ్డాయని, మరింత మెరుగైన ప్రదర్శన చేయగలనన్న నమ్మకం కలిగింది. రాబోయే రోజుల్లో చదరంగం పోటీల్లో పాల్గొని మంచి ఫలితాలు సాధిస్తా.

**సాత్విక్, చదరంగం క్రీడాకారుడు, షాద్‌నగర్.**

**డ్యాన్స్‌లో మరింత రాణిస్తా...**

డ్యాన్స్‌లో రాణిస్తూ ఇప్పటికే టీవీ కార్యక్రమాల్లోని డ్యాన్స్ ప్రోగ్రామ్స్‌లో సెమీఫైనల్స్ వరకు చేరుకున్నాను. మాస్టర్ అన్వర్ సహాయంతో ఈ వేసవిలో డ్యాన్స్‌లో మరిని మెలకువలు నేర్చుకుంటున్నాను. రాబోయే రోజు ల్లో డ్యాన్స్‌లో రాణించి షాద్‌నగర్ ప్రాంతానికి మంచిపే రు తీసుకురావడమే నా లక్ష్యం.

**- సుహానా, డ్యాన్సర్, షాద్‌నగర్ పట్టణం**



చదరంగంలో మెలకువలు నేర్చుకుంటున్న విద్యార్థులు



దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



ఆమనగల్లులో హోమం నిర్వహిస్తున్న భక్తులు



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గంప వెంకటేష్‌గుప్తా



ఆలయ నిర్మాణానికి రూ. 50 వేలు అందజేస్తున్న జడ్పీటిసి దశరథ్ నాయక్, వైస్ ఎంపిపి ఆనంద్

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

**కొత్తూర్, జూన్ 1, ప్రభాతవార్త :** హనుమాన్ జయంతి సందర్భంగా కొత్తూర్ పురపాలికలో శివమారుతి దేవాలయంలో భజరంగ్‌దళ్ సంయోజక్ ఎర్రవల్లి శివకుమార్‌చారి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవేందర్ యాదవ్, సుదర్శన్‌గౌడ్, నాగరాజుచారి, ఎర్రవల్లి అనిల్ చారి ఆంజనేయస్వామికి బంగారు కన్ను సమర్పించి మొ క్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా వారు మా ట్లాడుతూ.... ప్రతినిత్యం భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వా మిని ధ్యానిస్తే లక్ష్మి స్థిరంగా ఉంటుందని, శ్రీరామ భజనలు చేసే చోట ఆనంద భాష్పాలతో వెదజల్లుతుం దని, శ్రీరామ భజనలు జరిగే చోట ఆంజనేయ స్వామి కొలువై ఉంటాడని తెలిపారు. ఈకార్యక్రమంలో బాతుక దేవేందర్‌యాదవ్, జండగూడెం సుదర్శన్‌గౌడ్, ఎర్రవల్లి నాగరాజుచారి, ఎంపీటీసీ ఇందూరి సత్తమ్మ కుమారుడు ఇందూరి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువనాయకులు ఎర్రవల్లి నవీన్‌చారి, మాజీ వార్డు సభ్యులు గోవందన్‌నాయక్, వీరమోని వెంకటేశ్‌ముదిరాజ్, బండి కృష్ణ, బండి శ్రావణ్, మాసుల శంకర్‌ముదిరాజ్, ఇందూరి శ్రీకాంత్, ఎర్రవల్లి దీపుచారి, రాజు, నరేష్‌చారి, పిట్టల శేఖర్‌గౌడ్, మురళిగౌడ్, రాఘ వేందర్, భగవన్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, ఉదయ్‌శంకర్, రాంజీ, ధీరజ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**ఆమనగల్లులో..**

**ఆమనగల్లు, జూన్ 1, ప్రభాతవార్త:** ఆమనగల్లు- జంగా రెడ్డిపల్లి గ్రామాల సరిహద్దులో గల అంతిరింతిరికొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో జైశ్రీరామ్-హను మాన్ నామస్మరణ మారుమ్రోగింది. శనివారం హను మాన్ జయంతి పురష్కరించుకుని ఆలయంలో పలు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అభిషే కాలు, హోమం, ప్రత్యేక పూజలు గావించారు. వివిధ రకాల పుష్పాలు, అరటి, కొబ్బరి కొమ్మలతో ఆలయాన్ని అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దారు. జయంతి ఉత్సవాల్లో ఆమనగల్లు, జంగారెడ్డిపల్లి గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ ప్రధాన పూజారి నాగ ఫణిశర్మ నేతృత్వంలో పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కన్నుల పండు వగా జరిగాయి. జైశ్రీరామ్, హనుమాన్ నామస్మరణ మా రుమ్రోగింది. ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రముఖ న్యాయవాది దుడ్డు ఆంజనేయులు, మాజీ వార్డు సభ్యుడు పబ్బు పరమేశ్, కర్నాటి స్వప్న సురేష్, ఉప్పల రాములు, దుడ్డు శ్రీశైలం, ఉప్పల రామచంద్రయ్య, దుడ్డు శ్రీశైలం, బండ మల్లేశ్, రేవలి కృష్ణ, దుడ్డు విజ య్‌కుమార్, దుడ్డు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

**కడ్తాల్‌లో..**

**కడ్తాల్, జూన్ 01 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో శ్రీ చెన్నకేశవ వీరాంజనేయస్వామి ఆలయంలో ఉమ్మడి ఆమనగల్ పిఏసిఎస్ ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కడ్తాల్ భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి పూజా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యా త్మిక చింతన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్య క్రమంలో కడ్తాల్ భజన మండలి అధ్యక్షుడు జాజిరెడ్డి వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ, మాజీ వార్డు సభ్యు లు నరెందర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు వెంకటయ్యగౌడ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి. వెంకటేష్, వంశీ, అశోక్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, హనుమాన్ యూత్ అధ్యక్షులు మహెందర్‌రెడ్డి, మల్లేష్, తరుణ్, యాదగిరి, శేఖర్, శ్రీనివాస్, సన్నీ, సాయి భజన మండలి సభ్యులు శ్రీరాములు, ఆంజనేయులు, నారాయణ, శ్రీను, రామకృష్ణ, కృష్ణయ్య పాల్గొన్నారు.

**హనుమాన్ ఆలయ నిర్మాణానికి జడ్పీటిసి విరాళం**

**కడ్తాల్, జూన్ 01 ప్రభాతవార్త :** హనుమాన్ జయంతి సందర్భంగా కడ్తాల్ మండల పరిధిలోని గానుగుమర్ల గ్రామ పంచాయతీలో హనుమాన్ దేవాలయ నిర్మాణానికి వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్ రూ. 50 వేల విరాళాన్ని గ్రామీణాభివృద్ధి స్టాడింగ్ కమిటి జిల్లా సభ్యులు కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ చేతుల మీదుగా ఆలయ నిర్వాహకులకు అందించారు. ఈ సం దర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా ఆలయ నిర్మాణానికి రూ. 50వేల విరాళం అందించిన వైస్ ఎంపిపి ఆనంద్‌ను అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్యనాయక్, మాజీ సర్పంచ్‌లు హరిచంద్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ శారద పాండు, మాజీవార్డు సభ్యులు శ్రీను నాయక్, లక్ష్మణ్‌నాయక్, నాయకులు పాండునాయక్, సక్రు, అంజి, మహేష్, కోటియా, జగన్, గణేష్, హరి నాయకులు పాల్గొన్నారు.

**చేవెళ్లలో..**

**చేవెళ్ల, జూన్ 1 ప్రభాతవార్త :** చేవెళ్ల మండలంలోని అన్ని గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం భక్తులు అంజనేయస్వామి దేవాలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు హనుమాన్ దేవాల యాల్లో భక్తులతో దేవాలయాలు కిటకిటలాడాయి. చేవెళ్ల మండల కేంద్రంలోని హనుమాన్ మందిరాల్లో భక్తులు ప్రత్యేకంగా ఆంజనేయస్వామికి అభిషేకాలు, అర్చనలు చేయించారు. దీంతో దేవాలయం రామజపంతో భక్తులు పరవశించిపోయారు. జై శ్రీరామ్ అంటు భక్తులు ఆంజనే యస్వామికి పూలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు.

**నందివనపర్తిలో ..**

**యాచారం జూన్ 1,ప్రభాతవార్త :** క్రమవిక్షణ కార్యని ర్వాహన స్వామి భక్తికి ఆంజనేయస్వామి ప్రతిక అని ఆలయ అర్చకులు రాఘవేంద్ర శర్మ మూడేడ్ల వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం శ్రీ ఆంజనేయ స్వామి జయం తి పురస్కరించుకొని 200మందితో యువకులు భారీ ఎత్తున ఆంజనేయస్వామి జెండాలతో ద్విచక్ర వాహనంపై ర్యాలీ నిర్వహిం చారు. కొమ్మొనిబావి ఆంజనేయ స్వామి ,బొల్లిగుట్ల తండా ఆంజనేయ స్వామి ,కరిద్దోన్ బావి ఆంజనేయ స్వామి పిల్లిపేల్లి ఆంజనేయ స్వామి, అయ్యగా వారి గూడలోని ఆంజనేయ స్వామి, నజ్జిద్ సింగారం ఆంజనేయ స్వామి ఆలయాలలో ర్యాలీగా తిరుగుతూ అక్కడక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కులు చెల్లించి అనంత రం నందివనపర్తి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హోమం నిర్వహించి సాయంత్రం అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కొండూరి రామనాథం, సంగెం గణేష్, పోలి పల్లి యాదయ్య, నర్ర శ్రీశైలం, కొండపురం శ్రీకాంత్, కొండాపురం లక్ష్మణ్, నిఖిల్ కుమార్ రెడ్డి, శివ కుమార్ రెడ్డి, సంతోష్ కుమార్, కొండూరి అంజ య్య, మాతృ మండలి సభ్యులు రుద్రమ, దీపికారాణి, తదితరులు పాల్గొన్నారు.



ఫర్టిలైజర్ దుకాణంలో విత్తనాలను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి ఝూన్సీలక్ష్మి ఎస్సై వేణుగోపాల్‌గౌడ్

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**ధారూర్, జూన్ 1, ప్రభాతవార్త:** నకిలీ విత్తనాలు అమ్మితే డీలర్లపై చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి ఝూన్సీలక్ష్మి అన్నారు. శనివారం మం డల కేం ద్రంలో ఎస్సై వేణుగోపాల్‌గౌడ్‌తో కలిసి ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంఆ వారు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొం దిన ఫర్టిలైజర్ దుకాణాల్లో మాత్రమే రైతులు విత్తనాు కొనుగోలు చేయాలని సూచించారు. ఏ డీలరైనా విత్తనాలను ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరలకు విక్ర యిస్తే, కృత్రిమ కొరత సృష్టించిన డీర్లపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపా రు. ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**షాబాద్ మండల కేంద్రంలో..**

**షాబాద్, జూన్ 1, ప్రభాతవార్త :** విత్తన వ్యాపారులు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని షాబాద్ ఏవో వెంకటేశం అన్నారు. శనివారం షాబాద్ మండల కేంద్రంలో ఫర్టిలైజర్ షాపుల్లో విత్తనాల తయారీ కంపెనీ, లాట్ నెంబర్ బ్యాచ్ నెంబర్, స్టాక్ రిజిస్టర్‌లను డిప్యూటీ తహసీల్దార్ మధు, ఎస్సై మహేశ్వర్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... షాపుల లైసెన్స్‌లను రెన్యూవల్ చేసుకోవాలన్నారు. అధిక దిగుబడులు వస్తాయని రైతులకు ఆశ చూపి నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు. ధరల పట్టిక స్టాక్ వివరాలు ఏ రోజుకారోజు రాయాలన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలన్నారు. రైతులు విత నాలు కొనేటప్పుడు రశీదు తప్పకుండా తీసుకుని అవి వాటిని పంట కాలం పూర్తి అయ్యే వరకు జాగ్రత్తగా పెట్టుకోవాలన్నారు. రైతులకు విత్తన కొరత రాకుండా తగిన నిల్వలు పెట్టలని, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మితే ఆ డీలర్లపై చర్యలు తీసుకుంటామన్నారు.



ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏవో



గ్రామ దేవతల ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దాతలు

## ప్రతి ఒక్కరు భగవంతుని సన్మార్గంలో నడుచుకోవాలి

**కొత్తూర్, జూన్ 1, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు భగవంతుని సన్మార్గంలో నడుచుకోవాలని గ్రామ పెద్దలు రాజేంద్రప్రసాద్ శుక్ల, సురేందర్‌ప్రసాద్ శుక్ల అన్నారు. గ్రామ దేవతల ఆలయ నిర్మాణంలో భాగంగా శనివారం కొత్తూర్ పురపాలికలోని శ్రీరామ్‌నగర్ కాలనీ శ్రీఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తలు రాజేంద్రప్రసాద్ శుక్ల, సురేందర్ ప్రసాద్‌శుక్ల రూ. లక్ష వెయ్యి గ్రామ దేవతల ఆలయ నిర్మాణానికి విరాళం అందజేశారు. అనంతరం వారు మాట్లా డుతూ.... భగవంతుని నామస్మరణ చేయడంతో మానసిక ప్రశాంతతో పాటు శారీరక ఉల్లాసం కలుగుతుందని, ఆధ్యాత్మికచింతనతోనే అనుకున్న లక్ష్యాలు కోరికలు నెరవేరుతాయని, మనిషి జీవితంలో తప్పకుండా భగవంతుని నామ స్మరణ చేయడం చాలా ముఖ్యమన్నారు. ఈకార్యక్రమంలో బాతుక దేవేంద ర్‌యాదవ్, కౌన్సిలర్ మాదారం నరసింహాగౌడ్, అనితశ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, వీరమోని శ్రీనివాస్‌ముదిరాజ్, విద్యాసాగర్ శుక్ల, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## సమాజ శ్రేయస్సుకోసం లయన్స్‌సేవలు

**ఆమనగల్లు, జూన్01, ప్రభాతవార్త:** గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు లయన్స్‌క్లబ్ ఆదర్శనీయమైన సమాజ సేవలందిస్తుందని సమా జశ్రేయస్సు ఎల్‌సిఐఎఫ్ ఏరియా లీడర్ సందడి నరేందర్‌రెడ్డి అన్నారు. సమాజ శ్రేయస్సుకోసం చేపడుతున్న లయన్స్‌సేవలను అర్హులైన ప్రతిఒ క్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ అధ్యక్షతన సందడి నరేందర్ నివాసంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎల్‌సిఐఎఫ్ కోఆర్డినేటర్ జి, చెన్నకిషన్‌రెడ్డి, రాంరెడ్డి లయన్ హాస్పిటల్ ఛైర్మన్ వి. దామోదర్‌రెడ్డి, జోన్ ఛైర్మన్ శేఖర్‌రెడ్డిలు హాజరయ్యారు. సమావేశంలో లయన్స్‌క్లబ్ ఆమనగల్లు చేపడుతున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. వేసవికాలం పురష్కరించుకుని ప్రజలకు ఎండల నుండి ఉపసమనం పొందేందుకు కడ్తాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రాగి జావా కేంద్రం నిర్వహణపై ప్రశంసలు కురిపించారు.

ప్రతిఒక్కరూ సేవాదృక్పతాన్ని అలవర్చుకునేలా లయన్స్‌సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివా స్‌రెడ్డి, విష్ణువాస్‌రెడ్డి, బండేలా రాంచంద్రారెడ్డి, జూలూరి లింగయ్య, బ్రహ్మా రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, హరికాంత్‌రెడ్డి, జూలూరి రమేశ్, బి.వెంకటేశ్, మద న్‌గౌడ్, వెంకటస్వామి, కండె ఓంకారం, మదన్‌గౌడ్, సునందఅంజ య్య, కండెసత్యం, రాంరెడ్డి, గంప వెంకటేశ్, జనార్ధన్‌రెడ్డి, నటరాజ్‌యా ద య్య, పెంటారెడ్డి, కొరివి వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, చేగూరి వెంకటేశ్, ప్రతాప్‌రెడ్డి, పిప్పళ్ళ వెంకటేశ్, దోనాదుల మహేశ్, బిచ్యనాయక్, గుజ్జరి నర్సింహ్మా, ఎంగలి బాలకృష్ణ, లక్ష్మినారాయణ, జనార్ధన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పీఆర్‌ఓ పాష తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి కాటం స్వరూప

## లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**ఆమనగల్లు, జూన్01, ప్రభాతవార్త:** రాజీ మార్గంలో కేసుల నుండి ఉపస మనం పొందేందుకు లోక్ అధాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఆమనగల్లు ప్రథమశ్రేణి న్యాయమూర్తి కాటం స్వరూప అన్నారు. జూన్ 8న ఆమనగల్లు కోర్టు ఆవరణలో లోక్ అధాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. శనివారం కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో లోక్ అధాలత్ ప్రతినిధులు, పోలీస్, ఎక్స జ్‌శాఖ అధికారులతో కోఆర్డినేషన్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వచ్చే వారంలో నిర్వహించే లోక్ అధాలత్ విజయవంతం చేయడానికి అవలం భించవలసిన సూచనలు అందజేశారు. క్షణికావేశంలో తప్పులు చేసి ప్రశ్చాతాపపడుతున్న బాధితులకు కేసుల నుండి విముక్తి పొందేందుకు లోక్ అధాలత్ సరైన చక్కని మార్గమని సూచించారు. లోక్ అధాలత్ కార్యక్ర మంపై కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రత్యేక సమా వేశంలో న్యాయస్థానం పిపి కార్తిక్, ఆమనగల్లు, కడ్తాల, మాడ్గుల సీఐలు ప్రమోద్‌కుమార్, శివప్రసాద్, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సజ్‌శాఖ సీఐ బద్యానాయక్ ఆమనగల్లు, తలకొండపల్లి ఎస్సైలు బాల్‌రాంనాయక్, శ్రీకాంత్, కోర్డు పోలీస్‌కానిస్టేబుళ్ళు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

### టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్



బహుమతులు అందజేస్తున్న టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

**కడ్తాల్,జూన్ 01 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో గతవారం రోజులుగా జూనియర్ ఎంపిఎల్ టోర్నమెంట్ శనివారం ముగిశాయి. ఫైనల్‌లో మల్లేష్ ఈం మాలిక్ టీంలు ఆడి ఫస్ట్, సెకండ్ ప్రైజ్‌లు గెలు పొందాయి. ఫస్ట్ ప్రైజ్ 20 వేలు, సెకండ్ ప్రైజ్ సభవత్ వినోద్‌నాయక్‌తో కలిసి శ్రీనివాస్‌గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు, ఆటలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని గ్రామీణ విద్యార్థులకు నాయకులు, కుటుంబ సభ్యులు ప్రభుత్వం చేయూతను అందించాలని శ్రీనివాస్‌గౌడ్ కోరారు. పట్టుదల ఉంటే కానిది లేదని విద్యార్థులు ఎంచుకున్న మార్గాన్ని పట్టుదలతో రాణించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టీం స్పాన్సర్ హీరాసింగ్‌నాయక్, రాజేష్‌గౌడ్, స్టాలిన్, కిషన్‌రావి, యాదగిరి, రాము, మల్లేష్, తులసిరాం, శివ్వా, రాజు, సాయి, జూనియర్ ప్లేయర్స్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

**ఘట్‌కేసర్, జూన్ 1 , ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో హనుమాన్ జయం తి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. గ్రామాల్లో ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీఅంజనేయస్వామికి ఆకు పూజ, చంధన అలంకరణ, అభిషేకాలు చేశారు. ఘట్‌కేసర్ శివా రెడ్డిగూడలోని దండ్లగడ్డ ప్రసన్న వీరాంజనేయస్వామి ఆలయంలో అంజనేయస్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ కొంతం రాంరెడ్డి, ధర్మకర్తలు కొంతం అంజిరెడ్డి, కొంతం నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో, గ్రామాల్లోని ప్రధాన చౌరస్తాల్లో కాషాయపు జెండాలు కట్టి జైహనుమాన్ నినాదాలతో హోరెత్తించారు. బాలాజీనగర్ గీతామందిర్‌లో, ఎన్‌ఎఫ్‌సీనగర్ విశ్వేశ్వరగిరి క్షేత్రం, కళ్యాణకోదండరామాలయం, ఘనాపూర్ శ్రీసీతారా మాంజనేయస్వామి, ఎదులాబాద్ ఊరహనుమాన్, మర్రిపల్లిగూడ, కొండా పూర్, చౌదరిగూడ, వెంకటాపూర్, చౌదరిగూడ, మక్తా, వెంకటా ద్రిటౌన్‌షిప్ తదితర చోట్ల హనుమజ్జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా పలు దేవాలయాల్లో భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసి అన్న సంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు.

## గృహజ్యోతి అమలులో నిర్లక్ష్యం.. ప్రజల ఇబ్బందులు

### -గ్యారెంటీలతో మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: ఎంపిపి
### -ఉచిత విద్యుత్ కోసం ఆఫీసుల చుట్టు జనాలు

**ఘట్‌కేసర్, జూన్ 1, ప్రభాతవార్త:** ఆరుగ్యారెంటీలతో గొప్ప ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం గృహజ్యోతి పథకంలో భాగంగా మేడ్చల్ జిల్లాలో మొత్తం 15,02,064 గృహలకు విద్యుత్ కనెక్షన్ ఉండగా గృహజ్యోతి ద్వారా 2,00,019 మంది మాత్రమే లబ్ధిపొందుతున్నారని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపిపి చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపిపి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు లెక్కలు వేసుకొని హమీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ సర్కార్ హమీలను ఇచ్చి ఇప్పుడు లెక్కలు వేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆరుగ్యారెంటీలకు అంక్షలు విధించారని 'గృహజ్యోతి' పథకానికి సవాలక్ష నిబంధనలు పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు. మహాలక్ష్మికి కరకరాని కొర్రీలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా ప్రజలపై గౌరవం ఉంచి ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి గృహ జ్యోతి పథకం అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఈసమస్యపై జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించి ప్రతిఒక్కరికి ఉచిత విద్యుత్ గృహజ్యోతి పథకం అందించాలని ఎంపిపి డిమాండ్ చేశారు.

## విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన

**ఘట్‌కేసర్, జూన్ 1, ప్రభాతవార్త:** లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ విస్తరణాధికారి జగదీశ్వర్ సూచించారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని రైతు వేదికలో శనివారం విత్తనాల కొనుగోలుపై రైతులకు ఆయన అవగాహన కల్పించారు. లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, లూజుగా ఉన్న సంచుల్లో విత్తనాలు కొనుగోలు చేయకూడదని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రశీదులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రశీదులను, విత్తనాల ప్యాకెట్లను పంటకాలం పూర్తయ్యేవరకు జాగ్రత్త పరచుకోవాలని, గడువుమీరిన విత్తనాలను కొనుగోలు చేయకూడదని ఆయన సూచించారు. సమావేశంలో రైతులు సుక్కయ్య, శ్రీనివాస్, లింగం, రాజిరెడ్డి, అంజనేయులు పాల్గొన్నారు.

## గీతామందిర్‌లో హనుమాన్ జయంతి..అన్నదానం

**ఘట్‌కేసర్, జూన్ 1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లోని గీతామందిర్‌లో శనివారం హనుమ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ దంపతులు అంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గీతామందిర్‌లో హనుమాన్ దీక్షపరులకు, భక్తులకు ఆమె తీర్థప్రసాదాల వితరణ గావించి అన్నసంతర్పణ గావించారు. పరిసర కాలనీల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అంజనేయస్వామిని దర్శించుకొని అన్నప్రసాదం స్వీకరించారు.మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, నాయకులు, హనుమాన్ దీక్షదారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### విశ్రాంత న్యాయమూర్తి సాంబ శివరావు.



లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి సాంబ శివరావు, తదితరులు

**చేవెళ్ల, జూన్ 1 ప్రభాతవార్త :** మద్యం కేసుల్లో పట్టుబడిన వారు లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలని విశ్రాంత న్యాయమూర్తి సాంబ శివరావు అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని చేవెళ్ల మున్సిఫ్ కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మద్యం సేవించి వాహనాలు నడిపిన 74 పరిష్కరించడం జరిగిందన్నారు.వాహనాదారులు తప్పని సరిగా ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ తదితర ధృవపత్రాలు కల్గివుండాలన్నారు. లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేషం, ఎస్ఐ విఠల్ రెడ్డి,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఐక్యూ వన్ మిలియన్ కమ్యూనిటీ సభ్యుల మైలురాయి సెలబ్రేషన్స్

హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన ఐక్యూ తమ డైనమిక్ ఐక్యూ కనెక్ట్ అధికారిక ఐక్యూ కమ్యూనిటీ తాజాగాఒకమిలియన్ సభ్యుల మా ర్కును చేరుకున్నట్లు ప్రకటించింది. ఈ మైలురాయి నమ్మకమైన వినియోగదారులు క్వెస్టర్లు ఐ క్యూ అభిమానుల కోసం సృజనాత్మకత పట్ల బ్రాండ్ నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది.

# 'బడిబాట'ను విజయవంతం చేయాలి : ఎంఇవో

**నంగునూర్, జూన్ 1, ప్రభాతవార్త :** ఈనెల 3 నుంచి 19 వరకు జరిగే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని నంగునూర్ మండల ఇంచార్జి విద్యాధికారి సత్తు యాదవరెడ్డి అన్నారు. శనివారం ఎంపిపి కార్యాలయంలో ఎంపిడివో మాట్లడుతూ వేణుగోపాల్ అధ్యక్షతన మండల పరిధిలోని వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అమ్మ అదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్‌ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిఈడు పిల్లలను బడిలో చేర్పించే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఎంపిడిఓ వేణు గోపాల్ మాట్లాడుతూ అమ్మ అదర్శ పాఠశాల కమిటీ అధ్వర్యంలో పాఠశాలలో జరిగే పనులను ఈ నెల 10లోగా పూర్తి చేసేలా హెచ్‌ఎంలు కృషి చేయాలన్నారు. బడిబాట కార్యక్రమంలో అంగన్ వాడీలు, అదర్శ పాఠశాలల కమిటీ చైర్ పర్సన్‌ల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరేలా చూడాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ అనిల్‌కుమార్, మండల విద్య నోడల్ అధికారి ప్రభాకర్‌రావు. ఇంచార్జి ఎపిఎం పంగ లింగం, ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు రామస్వామిగౌడ్, సుధాకర్, కనకయ్య, నాగార్జున్‌రెడ్డి, రమేష్, అదర్శపాఠల ప్రిన్సిపాల్ రవీందర్‌గౌడ్, మనీష్‌కుమార్. పొన్నామల్ల రాములు, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, అమ్మ అదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్లు, వెలుగు సిబ్బంది, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎఈవో యాదవరెడ్డి



గోదాం ఇన్‌చార్జికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## హమాలీ కార్మికుల ఉపాధి కోల్పోకుండా చూడాలి

**సిద్దిపేట రూరల్, జూన్ 1, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని 40 సిమెంట్ దుకాణాలలో 40 ఏళ్లుగా 250 మంది హమాలీ కార్మికులు సిమెంటు దిగుమతి ఎగుమతి చేస్తూ జీవిస్తున్నారని హమాలి కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ అన్నారు. సిద్దిపేటలోని బిర్లా ఏవన్ గోదాం నుంచి బిర్లా ఏవన్ సిమెంట్‌ను రిటైల్‌గా అమ్మకూడదని, అలా అమ్మితే హమాలి కార్మికులకు పని దొరకకుండా పోతుందని గోదాం ఇంచార్జి రమేష్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ గతంలాగనే లారీలలో షాపులకు దిగుమతి చేయాలే తప్ప ఆటోలలో డెలివరీ చేయొద్దన్నారు. దుకాణాల యజమానుల నిర్లక్ష్యం మూలంగా గోదాంల వద్ద పని చేసే హమాలి కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా పద్దతి ప్రకారం అమలు చేయాలని లేనియెడల అన్ని సిమెంటు గోదాంల ఎదుట సిమెంటు దుకాణాలలో పని చేసే హమాలి కార్మికులతో నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో హమాలి సంఘం ఉపాధ్యక్షులు పిట్ల మల్లేశం, సహాయ కార్యదర్శి కర్నాల చంద్రం, తవుసుపల్లి బిక్షపతి, చెక్క ఐలయ్య, మురళి, శ్రీనివాస్, రాజు, బైరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్స వేడుకలు

**కొమురవెల్లి, జూన్ 1, ప్రభాతవార్త :** డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు కొమురవెల్లిలోని హైస్కూల్ సెంటర్ వద్ద ఉదయం 8.30 గంటలకు జెండావిష్కరణ నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## కంగ్టిలో ఫర్టిలైజర్ దుకాణాలు తనిఖీ

**కంగ్టి, జూన్ 1 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శనివారం మెజిస్ట్రేట్ అధికారి విద్యసాగర్, మండల వ్యవసాయాధికారి ప్రవీన్‌చారి, ఎస్ఐ నారాయణ ఆధీనంలో దుకాణాలను తనిఖీ నిర్వహించారు.అధికారులు దుకాణంలోని సీడ్స్ స్టాక్‌ను లేబుల్ నెంబర్, డీలర్ సర్టిఫికెట్ ఎ కంపెని నుంచి ఎన్ని ప్యాకెట్లు దిగుమతి చేసుకున్నారో వివరాలు రిజిస్టర్ బుక్‌లో పొందుపర్చాలని అన్నారు. రైతులకు ఎంఆర్‌పి ధరకే అమ్మాలి.తప్పకుండా రైతుకు షాప్‌బిల్లులు ఇవ్వాలని కోరారు. రైతు పేరు గ్రామం ఫోన్‌నెం. రాసి ఉంచుకోవాలన్నారు. నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలని లేని ఏడల దుకాణంపై కేసు నమోదు చేస్తామన్నారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలో మనకు సరిపోయే విత్తనాలు డీలర్ల దగ్గర ఉన్నాయని వెంటనే కొనుగోలు చేసుకోవాలని అన్నారు.

## హరిహర క్షేత్రంలో ఘనంగా ద్వితీయ వార్సికోత్సవం

**పాపన్నపేట, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని మల్లంపేటలో కొలువు దీరిన హరి హర క్షేత్రంలో శనివారం భక్తి శ్రద్దలతో ద్వితీయ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. ఆలయ అర్చకులు మడపతి ప్రభు లింగం, శివ ప్రసాద్ శాస్త్రి, యోగేశ్వర్‌స్వామి, వికాస్‌స్వామిలు వేదమంత్రాలు వల్లిస్తూ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి మమా గణపతి పూజ, గౌరీ పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, నవగ్రహారాధన, సకల దేవతా మంటపారాధన, మూల విరాట్ మూర్తులకు పంచామృతాభిషేకం, అలంకరణ, శ్రీ హనుమాన్ చందన అలంకరణ, శ్రీ లక్ష్మి గణపతి సుదర్శన హోమం, పూర్ణాహుతి, నైవేద్యం, మంగళ హారతి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు కనుల పండువగా జరుపుకున్నారు. పూజా కార్యక్రమాలకు రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రవచనాలు అందచేశారు. చతుర్మాస్య అనంతరం త్వరలో మల్లంపేట గ్రామ హరిహర క్షేత్రంలో లోక కళ్యాణార్థం ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని భక్తుల సహకారంతో నిర్వహిస్తామని మాధవానంద సరస్వతి స్వామి తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు చందన ప్రశాంత్‌రెడ్డి దంపతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



హరిహర క్షేత్రంలో పూజలు నిర్వహిస్తున్న మాధవానంద సరస్వతి



వెంచర్‌ను పరిశీలిస్తున్న సిపిఐ నాయకులు

## కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

**బెజ్జంకి, జూన్ 1, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న సర్వే నంబరు 643లో 15.9 ప్రభుత్వ భూమిలో కొంత భూమిని కబ్జా చేసి వెంచర్ నిర్మాణం చేపట్టిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర భంగా వారు మాట్లాడుతూ 643 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిని సర్వేయర్‌తో వెంటనే హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ భూమిని కబ్జా చేసినవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూమి అధీనంలోకి తీసుకొని ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా వెంచర్ ఏర్పాటుచేసిన వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ భూమిని కాపాడకుంటే అందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు సంగెం మధు, బాలమల్లు, రొడ్డ చరణ్, బోనగిరి శ్రావణ్ పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి

**నిజాంపేట (ఖేడ్) జూన్ 1 ప్రభాతవార్త:** నిజాంపేట మండల పరిధిలోని జమ్మికుంట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.రాఘవ రెడ్డి మృతి చెందాడు. శనివారం మృతి చెందిన విషయం తెలుసుకుని డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. వీరివెంట లింగారెడ్డి, ఎంపీటీసీ దుర్గారెడ్డి, జిల్లా పోలీసు సంఘం అధ్యక్షులు రఘుత్తంరెడ్డి, మాజీ సర్పంచ్‌తో పాటు గ్రామస్థులు, ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులపై లాఠీఛార్జి చేయించిన
## అధికారులపై చర్యలు తీసుకోవాలి

**నారాయణఖేడ్, జూన్ 1 ప్రభాతవార్త :** గత నెలలో 13వ తేదీన జరిగిన లోకసభ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులపై లాఠీఛార్జి చేయించిన అధికారులపై ఇంతవరకు చర్యలు తీసుకోలేదని టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు కాశీ నాథ్‌జాదవ్, జిల్లా కార్యదర్శులు ముడపతి నరేష్, బి.ఏసప్ప, ఎం.నర్సయ్యలు ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకసభ నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి రెమ్యునరేషన్ తక్కువగా ఇచ్చారని అడిగినందుకు విధులు నిర్వహించిన ఉపాధ్యాయులపై అమానుషంగా లాఠీచార్జి చేయించిన అడిషనల్ రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి, నారాయణఖేడ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు శ్రీనివాస్‌రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్లు విద్యచరణ్‌రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మే 15న ప్రధాన ఎన్నికల అధికారి తెలంగాణ రాష్ట్రం గారికి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర కమిటీ లేఖ ఇచ్చింది. అధికారులపై చర్యకు సమగ్ర రిపోర్టు కోరుతూ మే 18వ ఎన్నికల కమిషన్ సంగారెడ్డి జిల్లా కలెక్టరుకు లేఖపంపడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ లేఖ పంపి పన్నెండు రోజులైనా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా వెంటనే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. లాఠీఛార్జి చేయించిన అధికారులపై చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ఉపాధ్యాయులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు తదితరులు ఉన్నారు.

## రైతులకు అందుబాటులో విత్తనాలు ఉంచండి

**నాగల్‌గిద్ద, జూన్ 1, ప్రభాతవార్త:** రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకటేశంకుకు సామాజిక ఉద్యమకారుడు గణపతి వినతి చేశారు. శనివారం ఏఓ వెంకటేశంకు వినతి పత్రం అందచేసిన సందర్భంగా గణపతి మాట్లాడుతూ కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి నకిలీ విత్తనాలు తెచ్చి రైతులకు అమ్మే అవకాశం ఉందని అందుకు మనవద్దనే నాణ్యమైన విత్తనాలు రైతులకు విత్తనాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు.



ఏఓ వెంకటేశంకు వినతి పత్రం అందచేస్తున్న సామాజిక ఉద్యమ కారుడు గణపతి

# చోరీ కేసులో నలుగురు నిందితుల రిమాండ్

## బంగారం, వెండి స్వాధీనం

**ఘట్‌కేసర్, జూన్ 1, ప్రభాతవార్త:** ఇంట్లో దొంగతనం చేసి బంగారు, వెండి అభరణాలు ఎత్తుకెళ్లిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపారు. మే 7న ఘట్‌కేసర్‌లోని మాధవరెడ్డి వంతెన పక్కన ఉన్న కౌసల్య వెంచర్ కాలనీలోని వీరన్నగారి పోచారెడ్డి ఇంట్లో వర్షం వస్తున్న సమయ ంలో సాయంత్రం 6 గంటలకు ప్రహారిగోడ దూకి ప్రధాన ద్వారం తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి పడకగదిలోని బీరువా తాళం ధ్వంసం చేసి అందులో ఉన్న 41 గ్రాముల బంగారం, 40 తులాల వెండి పూజ వస్తువులు దొంగిలించారు. బాధితుడు పోచారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఘట్‌కేసర్ పట్టణంలోని సీసీ టీవి కెమెరాలను పోలీసులు పరిశీలించగా నలుగురు దుండగులు మల్లేశ్, అకాష్, షేక్‌అల్తాఫ్, వెంకటప్రసాద్ ఆటోలో వచ్చి చోరికి పాల్పడ్డారని గుర్తించారు. నేరస్తుల కోసం పోలీసులు గాలింపులో భాగంగా శనివారం ఉదయం 6 గంటలకు యంనంపేట్ చౌరస్తా వద్ద ఘట్‌కేసర్ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా చోరికి వినియోగించిన ఆటో రావడంతో అపడంతో దొంగలు పారిపోయే ప్రయత్నం చేయగా పట్టుకొని విచారించారు. మే 7న కౌసల్య వెంచర్‌లోని ఇంట్లో చోరీ చేసినట్లు నిందితులు అంగీకరించారు. వారి వద్ద ఉన్న ప్లాస్టిక్ కవర్‌లో తనిఖీ చేయగా 41 గ్రాముల బంగారు నగలు, 40 తులాల వెండి పూజ సామాగ్రీ ఉన్నాయి. ఈమేరకు పంచనామా నిర్వహించి నిందితులు బొందల మల్లేశ్ అలియాస్ మహబూబ్, భూపని అకాష్, షేక్‌అల్తాఫ్, వెంకటప్రసాద్‌లను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు సీఐ సైదులు తెలిపారు.



చోరీ కేసులో రిమాండ్‌కు వెళ్లిన నిందితులు మల్లేశ్, అకాష్, షేక్‌అల్తాఫ్, వెంకటప్రసాద్

## ఫర్టిలైజర్ దుకాణాన్ని పరిశీలించిన అధికారులు

**మనూర్, జూన్ 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని ఫర్టిలైజర్(ఎరువులు, విత్తనాలు,మందులు) దుకాణాలను మండల స్కాడ్ బృందం శనివారం పరిశీలించింది. దుకాణాల్లోని రికార్డులను పరిశీలించి నిర్వహకులకు పలు సూచనలుచేవారు. దుకాణంలో సామాగ్రిని (విత్తనాలు, మందులు, ఎరువులు) కొనుగోలు చేసిన రైతులకు రశీదులను అందచేయాలన్నారు. ఎంఆర్‌పి కన్నా అధిక ధరలకు, నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ యం అంబ్రెయ్య, ఆర్ఐ శంకర్‌రెడ్డి, శ్రీనవాస్, పాష, నిర్వాహకులు సరేశ్ తదితరులు పాల్గొన్నారు.

### ఝురాసంగం మండలంలో...

**ఝురాసంగం, జూన్ 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని ఫర్టిలైజర్ (ఎరువులు, విత్తనాలు,మందులు) దుకాణాలను మండల స్కాడ్ బృందం శనివారం పరిశీలించింది. దుకాణాల్లోని రికార్డులను పరిశీలించి నిర్వహకులకు తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారి పలుసూచనలుచేశారు. దుకాణంలో సామాగ్రిని (విత్తనాలు, మందులు, ఎరువులు) కొనుగోలు చేసిన రైతులకు రశీదులను అందచేయాలన్నారు. ఎంఆర్‌పికన్నా అధిక ధరలకు, నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. దుకాణాల్లో స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ ఉండాలన్నారు. రైతులు దుకాణాల్లో కొనుగోలు చేసిన రశీదులను పంట దిగుబడి వచ్చేవరకు తమవద్ద అట్టిపెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ కానిస్టేబుల్ ముత్యాలు, ఏఈఓలు సుకుమార్, హరికృష్ణ, డీలర్లు విజయ్, నవాజ్‌రెడ్డి, యశ్వంత్, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జడ్‌హెచ్‌బి మండలంలో...

**జహీరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** నకిలీ వత్తనాలు అమ్మితే చర్యలు (కేసు నమోదు,దుకాణం సీజ్) తప్పవని తహసీల్దార్ ఎస్.రవీందర్, మండల వ్యవసాయాధికారి ప్రవీణ హెచ్చరించారు. శనివారం రెవెన్యూ, వ్యవసాయ, పోలీసుశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని సుభాష్‌గంజ్‌లోని ఫర్టిలైజర్ దుకాణాలను అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవీందర్, ఏఓ ప్రవీణలు మాట్లాడుతూ విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందచేయాలని, రైతులకు విధిగా రశీదులు అందించాలన్నారు. పట్టాపసుపుస్తకాలకు అనుగుణంగా విత్తనాలు అందచేయాలని, అధిక మొత్తంలో రైతులకు విత్తనాలు అమ్మవద్దన్నారు. దుకాణాల్లో స్టాక్ వివరాలు ఎప్పటికి అప్పుడు నమోదు చేయాలని డీలర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐలు, వ్యవసాయ, రెవిన్యూ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్‌డిఓ

**మనూర్, జూన్ 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జొన్నల కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆర్‌డిఓ అశోక్ చక్రవర్తి పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో కొనుగోలు చేసిన జొన్నలను ఆర్‌డిఓ పరిశీలించారు. కొనుగోలు కేంద్రం తీరుతెన్నులపై కేంద్రం నిర్వాహకురాలు స్వప్నను ఆర్‌డిఓ అడిగి తెలుసుకున్నారు. జూన్ 3వ తారీఖు వరకు రైతులు జొన్నలు తీసుకువస్తే కేంద్రంలో కొనుగోలు చేస్తారని ఆర్‌డిఓ మండల రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఏఈఓ సంగమేశ్వర్, ఆర్ఐ శంకర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ఖాజా, వాజిద్, రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఆస్తులను పరిశీలించిన డిఎల్‌పిఓ



వైకుంఠదామాన్ని పరిశీలిస్తున్న డిఎల్‌పిఓ అమృత

**న్యాల్‌కల్, జూన్ 1, ప్రభాతవార్త:** మండలంలోని హుసెల్లి గ్రామాన్ని శనివారం డిఎల్‌పిలో అమృత ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామంలో నిర్వహిస్తున్న పంచాయతీ ఆస్తులను (వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డు) డిఎల్‌పిఓ పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సురేశ్, పంచాయితీ కార్యదర్శి నాగభూషణం ఉన్నారు.

# సంవత్సరానికి కూలిన కల్వర్టు



కంగ్టి మార్కెట్ యార్డుకు వెళ్లే దారి

**కంగ్టి, జూన్ 1 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మురికి కాల్వను రెసిడెన్షియల్ హాస్టల్, రైతువేదిక ఎస్సీ హాస్టల్ ముందు నుంచి మార్కెట్‌యార్డు గేటు వరకు సుమారు 150 మీటర్ల పొడవుగా మురికి కాల్వను నిర్మాణం చేసి వాటిపై కల్వర్టు నిర్మాణం చేశారు. కాని అది కేవలం సంవత్సరం కాలం ఉండలేక పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ యార్డుకు ధాన్యాన్ని తీసుకుని రావడానికి దారిలేక ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.15 లక్షలు మంజూరు చేసింది కాని అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టులతో కుమ్మకై పనులు నాసిరకం చేశారని రైతులు ఆందోళన చెందారు. ఇప్పటికైనా జిల్లా యంత్రంగం కాంట్రాక్టర్లను వారి లైసెన్స్‌ను రద్దు చేసి మార్కెట్ యార్డు గేటు ముందు నాణ్యమైన కల్వర్టు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడిగా రాజ్‌కుమార్

**బెజ్జంకి, జూన్ 1, ప్రభాతవార్త :** అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడిగా బెజ్జంకికి చెందిన కొత్త బోనగిరి రాజ్‌కుమార్‌ను నియమించినట్లు జిల్లా ఉపాధ్యక్షుడు తాటిచెట్టు భూమయ్య తెలిపారు. ఈ సందర భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ అశయ సాధనకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాంకాలి శివరాజు, ప్రధాన కార్యదర్శిగా బోనగిరి రాజయ్య, కార్యదర్శి రూపేష్,కోశాధికారి లింగాల శంకర్, పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**బెజ్జంకి, జూన్ 1, ప్రభాతవార్త :** హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయంలో హనుమాన్ దీక్ష స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర భంగా అంజనేయస్వామి విగ్రహానికి పంచామృత పాలాభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి చిత్రపటాన్ని ఊయల సేవతో స్మరించారు. అలాగే మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సందర భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### వాసవీక్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**సిద్దిపేట అర్బన్, జూన్ 1,ప్రభాతవార్త:** వాసవీక్లబ్, యూత్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం నిర్వహించారు. అన్ని దానల్లో కంటే అన్నదానం చాలగొప్పదన్నారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ చింత రాజేంద్ర ప్రసాద్, ఐపీసీలు గంప కృష్ణమూర్తి, పుల్లూరి శివకుమార్,వాసవీక్లబ్ అధ్యక్షులు చకిలం రవి, హరికిరణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



గాగిల్లాపూర్‌లో హనుమాన్ జయంతి నిర్వహిస్తున్న భక్తులు